నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | డిసెంబర్ 11, 2023 | www.navatelangana.com

అయ్యప్ప దేవాలయంలో జడ్చర్ల ఎమ్మెల్యే పూజలు



నవతెలంగాణ- బాలానగర్

నవంబర్ 30వ తేదీన జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో గెలుపొందిన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఈనెల మూడవ తేదీన ఫలితాలు రావడంతో హైదరాబాదులో ఉంటూ ఆదివారం జడ్చర్ల నియోజకవర్గం వర్గానికి విచ్చేస్తుండగా సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్నగర్ టోల్గేట్ వద్ద జడ్చర్ల నియోజకవర్గం ప్రజలు భారీగా కదలి వెళ్లారు. అక్కడి నుండి ర్యాలీగా వస్తు బాలానగర్ మండల కేంద్రంలో గల దుందిబి వాగుపై ఉన్న అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ వెంకటేశ్వర రెడ్డి .వెంకట్ రెడ్డి .జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు తిరుపతి. హరి సింగ్ నాయక్. నందమూరి దత్తాత్రేయ. మాజీ ఎంపీపీ డి యాదగిరి గౌడ్. తోపాటు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు అయ్యప్ప భక్తులు ఘన స్వాగతం పలికినారు. అనంతరం తన స్వగృహమైన రాజాపురం మండలం రంగారెడ్డి కూడా గ్రామంలో లక్ష్మీ చెన్నకేశవ స్వామి విగ్రహాన్ని దర్శించుకున్నారు. అనంతరం నవ పేట మండలం మైసమ్మ దేవాలయాన్ని దర్శించుకుని. అక్కడినుండి గంగాపురం చెన్నకేశవుల స్వామి. ఊరుకొండ పేట శ్రీ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపారు.

పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యం



నవతెలంగాణ మిడ్జిల్

పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పేదలకు ఉచిత వైద్యం అందించాలని లక్ష్యంగా షారోను యోబు చర్చి నిర్వాహకులు రాజరత్నం అన్నారు ఆదివారం మండల కేంద్రం లోని జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ సుదర్శన్ ఎంపిటిసి సభ్యులు మహ్మద్ గౌస్ హైదరాబాద్ యశద హాస్పిటల్ వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాజరత్నం మాట్లాడుతూ, పేద ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అందరూ బాగుండాలని తెలిపారు. ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు కూడా పేదల వైద్యానికి గ్రామీణ ప్రాంతాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పేద ప్రజలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. మొత్తం 400 మందికి బీపీ, షుగర్ ,ఈసీజీ టు డి, వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆదిత్య, రిషిక అన్నపూర్ణ, బిల్ గేట్స్ రెడ్డి, , వాడియాల కృష్ణయ్య, దేవయ్య, రుతమ్మ విజయ కుమారి, వెంకట సాగర్, భాస్కర్ గంజి శేఖర్ వెంకట్ రెడ్డి, గౌతమ వార్డుసభ్యుడుగోపాల్ ముదిరాజ్, నాయకులు జగన్ గౌడ్, బుచ్చయ్య, రవీందర్,సురేష్ వెంకటేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని అంతరం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గజ్జల జంగయ్య శనివారం సాయంత్రం అకస్మాత్తుగా మరణించడం జరిగింది.ఈ విషయం లిఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌లి కు తెలియజేయడం జరిగింది.వెంటనే స్పందించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ... తమ ట్రస్టు ద్వారా తక్షణ సహాయంగా బాధిత కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో బూరుగు శ్రీధర్, రాములు శివ, ఆంజనేయులు, వెంకటయ్య ,శ్రీను,రమేష్, శంకర్,శేఖర్,శ్రీను, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కవులు, కళాకారులకు కొదువలేదు

- తెలంగాణ సాహిత్య సంస్థ సేవలు అభినందనీయం
- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి
- రావూరి వనజ రచించిన వెంకటేశ్వర శతకం ఆవిష్కరణ

నవతెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో కవులు, కళాకారులకు కొదవలేదని జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్, గైడ్స్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు, ప్రముఖ రచయిత్రి రావూరి వనజ రచించిన 'వెంకటేశ్వర శతకం' గ్రంథావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. పద్య రచయిత్రిగా రావూరి వనజ మంచి పేరు తెచ్చుకున్నారని, భక్తిభావంతో కూడిన శతకం రచించడం అభినందనీయం అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అఖిల భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో శతకం మకుటం స్థానంలో ఉందన్నారు. భక్తినీతి సామాజిక అంశాలతో వేల శతకాలు వచ్చాయని, వ్యక్తిత్వ వికాసానికి ఈ శతకం మార్గదర్శనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డి అధ్యక్షత వహించగా అవధాని అవుసుల భానుప్రకాశాచార్య పుస్తక సమీక్ష చేశారు. కార్యక్రమంలో కవులు డాక్టర్ వెల్దండ సత్యనారాయణ, డాక్టర్ నలవోలు నరసింహారెడ్డి, డాక్టర్ రాధాశ్రీ, రిటైర్డ్ డీఈఓ విజయ్ కుమార్, రావూరి సూర్యనారాయణ, లక్ష్మణ్ గౌడ్, చుక్కాయపల్లి శ్రీదేవి, చంద్రకల్ సర్పంచ్ బాల నరసింహ , తెలంగాణ మహిళా సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి జి. శాంతారెడ్డి, బాదేపల్లి వెంకటయ్యగౌడ్, సత్యవతి, వల్లభాపురం జనార్దన్, ఖాజామైనద్దీన్, చక్రవర్తి, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు ఘన సన్మానం

నవతెలంగాణ - బాలానగర్

జడ్చర్ల నియోజకవర్గం నూతన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదివారం హైదరాబాదు నుండి జడ్చర్ల కి వెళుతున్న సందర్భంగా అయ్యప్ప దేవాలయంలో బాలానగర్ మండల పాత్రికేయులు ఎమ్మెల్యేని సన్మానించారు. యాదయ్య నవ తెలంగాణ .పురుషోత్తం రెడ్డి సాక్షి. లక్ష్మణ్ నాయక్. జయపాల్ రెడ్డి మన తెలంగాణ. శేఖర్ రెడ్డి ఆంధ్రజ్యోతి.




శివకుమార్ నమస్తే తెలంగాణ విలేకరులు ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నిలిచిన ఎడమగట్టు పవర్ హౌజ్ విద్యుత్

- వచ్చే మూడు నెలలు ఇదే పరిస్థితి
- 30 ఏండ్ల చరిత్రలో ఇంత కనిష్టస్థాయికి పడిపోవడం ఇదే ప్రథమం
- సాగుభూమికి నీరు కష్టమే
- ఆందోళనలో జిల్లా ప్రజలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

శ్రీశైలం నుంచి జలవిద్యుత్‌ను మొదలు పెట్టిన నాటినుండి ఇంత తక్కువ స్థాయిలో ఎన్నడూ పడిపోలేదు. 1982లో నిర్మించిన ఈ ప్రాజెక్టు 1993-94లో3797 .909 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. ఎప్రిల్ ఒకటి నుంచి డిసెంబరు 11 నాటికి కేవలం 6.054 మిలియన్ యూనిట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అయ్యింది. వర్షాలు ఆగడం వల్ల మరో నాలుగు నెలలు విద్యుత్ ఉత్పత్తి కావడం కష్టమే. ఎగువ ప్రాంతాలైనా కర్నాటక, మహారాష్ట్ర పరిధిలో వర్షపాతం పూర్తిగా తగ్గింది. గతంలో ఎన్నడూ లేనంతగా రిజర్వాయరులో నీటిమట్టం అడుగంటింది. జలవిద్యుత్ పూర్తి స్థాయిలో నడిస్తే... ఒక రోజులో 18.48 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. దానికి 3.5 టిఎంసీల నీరు అవసరముంటుంది. ఇంత పెద్ద స్థాయిలో నీరు లేకపోవడంతో విద్యుత్‌తో పాటు సాగు, తాగునీటి సమస్య సైతం ఏర్పడింది. శ్రీశైలంలో మొత్తం 885 పీట్ల నీరు ఉండాల్సి ఉంది. 215.81 టీఎంసీల నీరు నిల్వ ఉండాలి. 837.20 పీట్ల నీటి నిల్వ ఉంది. 57.81 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉంది. 1080 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 24 గంటల్లో 3674 క్యూసెక్కుల నీరు బయటకు పోతుంది. పవర్ హైజ్ నుంచి 1982 , కెనాల్ ద్వారా 1607, ఇతరముల ద్వారా 85 నీటిని బయటకు వదులుతున్నారు. ఇదే సంవత్సరం డిసెంబరు 11న 865.50 పీట్ల నీరు నిల్వ ఉండేది. 124.23 టిఎంసీల నీరు ఉంది. తాజా పరిస్థితులను పరిశీలిస్తే..వచ్చే మూడు నెలల కాలంలో తాగు సాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితులు వస్తాయని రైతు సంఘం నాయకులు చేప్పిన పాలకులు పట్టించుకోవడంలేదు.



శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 30 ఏండ్ల చరిత్రలో అతి తక్కువ విద్యుత్ ఉత్పత్తి జరగడం ఇదే మొదటిసారి. ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రం నుంచి 20 రోజులుగా విద్యుత్ పోయింది. తిరిగి వర్షాకాలం వరకు ఇదే పరిస్థితులుంటాయి. దీంతో సాగునీటితోతాగునీటికి సమస్యను ఎదురుకునే అవకాశాలున్నాయి. నిర్వహణలోపం గేట్ల మరమ్మతులు చేయకపోవడం వల్ల నీటి సమస్య ఏర్పడిందని రైతు సంఘాలు తెలిపారు.

జిల్లాలో రిజర్వాయర్లలో నీరు లేకపోవడం వల్ల సాగునీటిపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలున్నాయి. ఇప్పటికే రబీ పంటలకు రైతులు సమాయతం కావాల్సింది. అయితే ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేక పంటలపై తీవ్ర ప్రభావం పడింది. రబీలో సాగయ్యే వరి పంటలకు అదును దాటిపోతోంది. ఇక ఆరుతడి పంటలు సైతం సాగయ్యే అవకాశాలు లేవు. కొల్లాపూర్, గద్వాల, వనపర్తిలో సాగయ్యే మినుము, మొక్క వంటి పంటలు సైతం సాగయ్యే అవకాశాలు లేవు. విచ్చలవిడిగా నీటి వాడకం ప్రాజెక్టు అధికారుల నిర్వహణ లోపం వంటి వాటివల్ల సాగునీటి సమస్య ఏర్పడింది. ఇప్పటికైనా ప్రాజెక్టు నుంచి లీకేజీలను నిలిపేసి నిర్వహణ బాద్యతను సక్రమంగా నిర్వహించాలని పలు పార్టీలు నాయకులు కోరుతున్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేద్దాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ... మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేద్దామని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యెన్నం పూజలు నిర్వహించి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ పపార్టీ లకతీతంగా ఎవరైనా సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. నిన్నటి వరకే రాజకీయాలు. ఇక నుంచి నియోజకవర్గ అభివృద్ధి నినాదం అని ఆయన అన్నారు. ఎలాంటి విధమైన ప్రతికార చర్యలు ఉండవని ఆయన చెప్పారు. ప్రజలంతా ఏ సమస్య కోసమైనా స్వయంగా ఈ ప్రజా క్యాంపు కార్యాలయానికి రావాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా అధికారులు, పోలీసులు ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో %ూజజ% ప్రధాన కార్యదర్శి శ్రీ వినోద్ కుమార్ , పెద్ద విజయ్ కుమార్ గారు, కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ బెక్కరి మధుసూదన్ రెడ్డి , ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్ వసంత , మాజీ మున్సిపల్ చైర్మన్ రాధ అమర్ , జిల్లా కాంగ్రెస్ మాజీ మహిళ అధ్యక్షురాలు బెక్కరి అనిత గారు, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు సాయిబాబా ,రాములు, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ - మిడ్జిల్

లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెంది, మధునాల నర్సిములు (53).167 పై మిడ్జిల్‌లో రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొన్నది. దీంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉస్మానియా ఆస్పత్రిలో మృతి చెందాడు . మృతుడు కూతురు రమాదేవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలి

- ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు సత్యం గుప్తా



నవ తెలంగాణ- మిడ్జిల్

ఆర్యవైశ్యులు సేవతోపాటు అన్ని రంగాలలో రాణించాలని ప్రభుత్వాలు ఆర్యవైశ్యులకు రాజకీయంలో ప్రాధాన్యత కల్పించాలని ఆర్యవైశ్యుల సంఘం మండల అధ్యక్షులు సత్యం గుప్తా అన్నారు. ఆర్యవైశ్య సంఘం వనభోజన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ముసిరి వృక్షానికి పూజా కార్యక్రమం, మరియు అమ్మవారి జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో నేటికీ కులవృత్తినే నమ్ముకొని జీవిస్తున్న ఆర్యవైశ్యులకు పాలకులు ప్రభుత్వాలు గుర్తించాలని తెలిపారు. నేటికీ చాలామంది ఆర్యవైశ్యులు నిరుపేదలుగా జీవిస్తున్నారని అర్హులైన ఆర్యవైశ్యులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పింఛన్ల మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యులతో కలిసి కోలాటం ఆటపాటలు నృత్యాలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం పెద్దలను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ప్రధాన కార్యదర్శి కుంచెం కృష్ణమూర్తి, కోశాధికారి జూలూరు యాదగిరి గుప్తా, మరియు మిడిదొడ్డి విజయ్ కుమార్, భాస్కర్ గుప్తా శ్రీను గుప్తా బాలస్వామి గుప్తా ఎర్రం రమేష్ గుప్తా ,ఎర్రం చంద్రమౌళి, గుప్తా, నరేష్ గుప్తా, రమేష్ గుప్తా, మిడిదొడ్డి శీను గుప్తా, సుధాకర్ గుప్తా, చిలువేరు శ్రీను గుప్తా, ఎన్నం దత్తాత్రేయ గుప్తా, మిడిదొడ్డి పురుషోత్తం గుప్తా, మహేష్ గుప్తా, రాఘవేందర్ గుప్తా, స్వప్న, కళ్యాణి, వీణ, లహరి, జ్యోతి, , తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ మహబూబ్‌నగర్ మొదటి వార్షికోత్సవం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

దేశంలోని అతిపెద్ద బంగారు మరియు వజ్రాల రిటైల్ ఆభరణాలలో ఒకటైన మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ మహబూబ్‌నగర్ శాఖ, స్టోర్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 10 నుండి 20 డిసెంబర్ వరకు మహబూబ్‌నగర్‌లో వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. కస్టమర్లు మరియు సీనియర్ మేనేజ్‌మెంట్ టీమ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛత మరియు నాణ్యత యొక్క ఉన్నత ప్రమాణాలకు ప్రసిద్ధి చెందిన మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ సాంప్రదాయ మరియు సమకాలీన అభిరుచులకు అనుగుణంగా బంగారం, వజ్రం, వెండి, ప్లాటినం మరియు విలువైన రత్నాలలో విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందిస్తోంది. వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్, ఫెయిర్ ప్రైసెస్ మరియు 10 మలబార్ ప్రామిసెస్ వంటి కస్టమర్-సెంట్రిక్ ఇనిషియేటివ్‌లు డబ్బుకు విలువను మరియు అద్భుతమైన విక్రయానంతర సేవలను అందించడం ద్వారా బ్రాండ్‌ను నగరంలో ప్రజాదరణ పొందింది. మలబార్ గోల్డ్ బీఐఎస్ డైమండ్స్ నుండి వచ్చిన 10 వాగ్దానాలలో రాయి బరువు, నికర బరువు మరియు ఆభరణాల స్టోన్ ఛార్జీని సూచించే పారదర్శక ధర ట్యాగ్, ఆభరణాలకు జీవితకాల నిర్వహణ హామీ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ, 100 శాతం ఐజీఎస్ హాల్‌మార్కింగ్ ఉన్నాయి. బంగారం యొక్క స్వచ్ఛతను ధృవీకరించడం, జీఐఎ ధృవీకరించబడిన వజ్రాలు ప్రపంచ ప్రమాణాల 28-పాయింట్ నాణ్యత తనిఖీ, బైబ్యాక్ హామీ, బాధ్యతాయుతమైన సోర్సింగ్ మరియు న్యాయమైన కార్మిక విధానాలను నిర్ధారిస్తాయి.



చిరు వ్యాపారాలే...

హోరెత్తే ప్రచార మైకు శబ్దాలు..!

- శబ్ద కాలుష్యం కర్ణ కఠోరం
- ప్రచార శబ్దాలను తగ్గించుకోవాలి
- గ్రామపంచాయతీలు చొరవ చూపాలి
- వినికిడి సమస్యలు తప్పవు

నవతెలంగాణ -బల్మూరు

చూడడానికి చిన్న చితక చిరు వ్యాపారులే.. కానీ మైకులు పట్టుకుని తమ వస్తువులు కొనాలంటూ చేసే ప్రచారం ఇంతంత కాదు.. చెవులు చిట్లిపోతున్నాయి అంటూ ఆయా గ్రామాల ప్రజలు ముఖం చిట్లిస్తూ విచారం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అయితే నోటి మాటలతో కేకలతో వస్తువులను అమ్ముకునేందుకు చెప్పేవారు. ఇప్పుడు వాయిస్ రికార్డులు చేసి మైకులు తగిలించుకొని వీధి వీధి గల్లి గల్లి బైకులపై ఇతర మోటారు వాహనాలపై తిరుగుతూ లొల్లి లొల్లి చేస్తున్నారు అంటూ వాపోతున్నారు. సిక్కు ఎంటి కలు మొదలు.. అల్లం ఎల్లిగడ్డ.. ఉల్లిగడ్డ .. తక్కువ ధరకే మసాలా దినుసులు.. బీరువాలు, తాళాలు, ఫ్యాన్లు, ఫ్రిజ్లు, రైస్ కుక్కర్లు, ఇక్కడే గ్యారెంటీగా మీ కళ్ళముందే బాగు చేసి ఇస్తున్నాం.. పాత ఇనుప సామానికే కొత్త సామాన్ ..లేదా పైసలకే అంటూ.. మరొకరు, మంచినీళ్ల ఆటోలు హారన్ మోతలు.. సబ్బులు సర్ఫులు.. వాయిదా బట్టలు.. కుర్చీలు కుర్చీలు మంచాలు.. ఐస్ క్రీమ్ మైకు మోతల



పాటలు.. మంచాల నవారు పట్టా .. ఉప్పమ్మో ఉప్పు.. అని ఒకరంటే.. బొంతలు కుడతాం బొంతలు కుడతాం అంటూ మరోవైపు మరో మైకులు.. కత్తులు గొడ్డళ్ళు కొడవండ్లు అంటూ.. ఇలా ఒక్కటేమిటి అన్ని వ్యాపారాలు ఇళ్ల ముందుకే వస్తున్నప్పటికీ శబ్దాలతో కర్ణ కఠోరంగా భరించలేకపోతున్నామని ఆ గ్రామాల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాలలోకి వచ్చే చిరు వ్యాపారులను గ్రామపంచాయతీ వారు సర్పంచ్, కార్యదర్శులు పిలిచి వారికి నచ్చ చెప్పాలని తక్కువ శబ్దాలతో వ్యాపారాలు చేసుకోవాలని తెలియజేయాలని కోరుతున్నారు. చిరు వ్యాపారాలు చేసుకునేందుకు వచ్చే వారు సైతం శబ్దాలను మైకులో తగ్గించి ప్రచారం చేసుకోవాలని ఎవరి వ్యాపారం వారు ప్రశాంతంగా చేసుకుంటే శబ్ద కాలుష్యం లేకుండా చేసుకోవాలని కోరుతున్నారు. ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు మరియు చిరు వ్యాపారాలు చేసుకునేందుకు వస్తున్న వ్యాపారులు మైకుల శబ్దాలను తగ్గించి తమ వ్యాపారాలను సజావుగా నిర్వహించుకోవాలని మండలంలోని ఆ గ్రామాల ప్రజలు యువకులు, విద్యావంతులు కోరుతున్నారు

' కూరగాయల గంప నెత్తిన పెట్టుకొని తిరిగి అమ్ముకునే రోజులు పోయాయి. రిక్షాలు తోపుడు బండ్లు మూలకు చేరాయి. ప్రస్తుతం మీ ఊరికే వచ్చాం, మీ గ్రామానికి వచ్చాం.. మీ వీధికే వచ్చాం మీ ఇంటి ముందరికే వచ్చాం అంటూ బైకులు వాహనాలతో మైకులు తమ వస్తువులను ప్రచారం చేస్తూ వస్తున్నారు. ఉదయం సాయంత్రం తేడా లేకుండా గ్రామాలలో శబ్దాలు వినిపిస్తున్నాయి. వివాహాలు జరిగే సమయంలోను శుభకార్యాలు ఇతర కార్యాలలో మైకులు పెట్టడం పరిపాటి అయినప్పటికీ.. ఎప్పుడో ఒకసారి అనుకుంటాం. గణేష్ తొమ్మిది రోజులు 15 రోజుల ఉత్సవాల్లో మరియు పండుగ సందర్భాలలో దసరా, దీపావళి వంటి సందర్భాలలో సైతం శబ్దాలు మైకులు కొన్ని రోజులు మాత్రమే అనుకుంటాం. నేడు గ్రామాలలో తెల్లారింది మొదలు శబ్దాలతో రోజు ప్రారంభమవుతుందని ఆయా గ్రామాల ప్రజలు విస్తుబోతున్న మనోగతం ' నవతెలంగాణ కథనంలో..



మితిమీరిన శబ్దం వల్ల పాలు



మితిమీరిన శబ్దం వల్ల పాలు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. శబ్ద కాలుష్యం వల్ల హృదయ సంబంధ వ్యాధులతో పాటు జ్ఞాపకశక్తి కోల్పోవడం జరుగుతుందని అంటున్నారు. రక్త పోటు అధిక వత్తిడి వినికిడి లోపం నిద్రలేమి వంటి అనారోగ్య సమస్యలతో బాధపడవలసి వస్తుందని శబ్ద కాలుష్య నిపుణులు వెల్లడిస్తున్నారు. 1986 శబ్ద ప్రమాణాల రక్షణ నియమాల ప్రకారం కొన్ని ప్రాంతాలలో పండుగలు పెళ్లిళ్ల ప్రార్థన స్థలాలు వంటి ప్రదేశాలలో లౌడ్ స్పీకర్లను నిషేధించారని కూడా తెలుపుతున్నారు. సాధారణంగా మనిషి సగటున ఎనిమిది గంటల నుండి మించి శబ్దం ఎక్కువగా వినరాదు అంటున్నారు. జీరో డేసి బుల్స్ నుండి 140 డేసిబిల్స్ వరకు మనిషి వినికిడి శక్తి పనిచేస్తుందని నూట ఇరవై నుండి 4 వరకు డెసిబిలుసు అతి వినికిడిగా భావించవచ్చు అని చెబుతున్నారు. అధిక శబ్ద కాలుష్యం పక్షులపై గబ్బిలాలపై చిన్నపాటి పక్షులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం శబ్ద కాలుష్య సమస్యలు వస్తున్నాయని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

మంత్రి జూపల్లి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



వీపనగండ్ల : కొల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హైదరాబాదులో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ , టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి, గోపి కలిసి మంత్రిని ఘనంగా శాలువాతో సన్మానించి పూలబొకేతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం, మంత్రిగా జూపల్లి కృష్ణారావు సహకారంతో కొల్లాపూర్ తాలూకా, వీపనగండ్ల మండలం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండల ,గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అమర చింత పట్టణ నాయకులు మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు, అమరచింత మాజీ మండలాధ్యక్షుడు జుబెర్ అహ్మద్ , కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు వర్ధన్ యాదవ్, పట్టణమైనార్టీ అధ్యక్షులు అయుబ్ ,ప్రధాన కార్యదర్శి మన్నాన్ ,మరియు ఆత్మకూరు పట్టణానికి చెందిన నరసింహ ,బుచ్చన్న, మేదరి శ్రీను, ఆరేపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

మైసమ్మకి ప్రత్యేక పూజలు



మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన సందర్భంగా మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం నాయినోనిపల్లి మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు చింతకుంట శేఖర్ తో పాటు మరికొందరు నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తమతమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ లక్ష్మయ్య, చింతకుంట రఘు, పురేందర్, గిరి, మాజీ వార్డ్ సభ్యురాలు, యువకులు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



ఆత్మకూరు : అమర చింత పట్టణంలో మంజు వైన్ షాప్ దగ్గర తిరుమల శేఖర్ (45) విద్యుదాఘాతంతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శేఖర్ శనివారం రాత్రి మద్యం సేవించడానికి పక్కన మంజు వైన్ షాప్ షేడ్ లో మద్యం తాగాడు. ఇంతలో షేడ్ లోని పైపులకు కరెంటు సరఫరా కావడంతో దానికి తాకడంతో శేఖర్ విద్యుత్‌దాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని ఆదివారం ఉదయం స్థానికులు గుర్తించారు. శేఖర్‌కు భార్యతో పాటు కూతురు ,కుమారుడు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..



అమర చింత పట్టణానికి చెందిన శేఖర్ కరెంట్ షాక్ తో ఆదివారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి బాధిత కుటుంబాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శేఖర్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ , యువజన కాంగ్రెస్ నాయకులు శ్యామ్, బీసీ సెల్ అధ్యక్షులు విష్ణు, ఎస్టీ సెల్ నాయకులు హనుమంతు నాయక్ , కిసాన్ సెల్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపతి, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీధర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ..
రైతు బంధు మాజీ మండల అధ్యక్షుడు

వీపనగండ్ల : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ తన చిన్నప్పటి స్నేహితుడి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహ వేడుకల్లో తన పాత మిత్రులంద రూ పెళ్లికి హాజరు కావడంతో అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.



సీఎంను కలిసిన కొత్త కళ్యాణ్ రామ్

వీపనగండ్ల : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ , టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ఉమ్మడి వీపనగండ్ల మండలం వెల్టూరు గ్రామానికి చెందిన కె ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్, ఎన్నారై చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రామ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉండడం జిల్లా అభివృద్ధితో పాటు రాష్ట్ర ఎక్సైంజ్ మంత్రిగా జూపల్లి కృష్ణారావు సహకారంతో కొల్లాపూర్ తాలూకా, ఉమ్మడి వీపనగండ్ల మండలం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.



ఏండ్లు గడిచిన గ్రామ సభకు నోచుకోని
రాయిచెడు గ్రామపంచాయతీ

- పంచాయతీరాజ్ శాఖలో గ్రామపంచాయతీ ఉన్నట్లా లేనట్లా...?
- చేయవలసిన పనులు కనుమరుగు
- లోపించిన పారిశుద్ధ్యం
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం రాయిచెడు గ్రామపంచాయతీలో పంచాయతీరాజ్ శాఖ వ్యవస్థలో భాగంగా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచి గ్రామాలలో ఉన్న ప్రజల సమస్యలపై గ్రామ సభ నిర్వహించి ప్రణాళికలు రూపొందిస్తూ గ్రామ అభివృద్ధికి చేయవలసిన పనులు రోజురోజుకు కనుమార్గపోతున్నాయి అన్నట్లు తెలుస్తోంది. గ్రామంలో ఉన్న సమస్యలపై మండల అధికారుల దృష్టికి పలుమార్లు గ్రామంలో ఉన్న యువత వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ గ్రామ పంచాయతీలలో శూన్యంగా ఉంది. రెండు నెలలకు ఒకసారి నిర్వహించవలసిన గ్రామసభ రెండు సంవత్సరాలు దాటిన గ్రామసభ నిర్వహించకుండా పంచాయతీ రాజ్ శాఖ నిబంధనలు తుంగలోకి తొక్కి గ్రామపంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం చేస్తూ గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కుంటు పడే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖలలో అధికారుల బదిలీలు చేపడితే గాని సమస్యలు పరిష్కారం అవుతావని గ్రామాలలో యువత చర్చించు కుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలకుల అండదండలతో ఈ దుస్థితికి ఒక కారణంగా చెప్పుకుంటున్నారు. ఈ గ్రామంలో 750 మంది జనాభా నివసిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారని వేచి చూడవలసి ఉంది.



ఉప్పునుంతల మండల కేంద్రంలో ఎంపీడీవోకు వినతి పత్రం ఇస్తున్న రాయిచేడు గ్రామస్తులు తెలిపారు.

గ్రామసభ నిర్వహించాలి

గ్రామసభ నిర్వహించాలని ఆగస్టు నెలలో




ప్రజల సమస్యలపై చర్చించాలి



గ్రామసభ నిర్వహించక రెండు సంవత్సరాలకు పైగా అవుతుంది.గ్రామసభ నిర్వహించిగ్రామంలో నెలకొన్న ప్రజల సమస్యలపై చర్చించాలి. అడిగిన ఎవరు పట్టించుకునే వాళ్ళు లేరు.

రాయిచెడు గ్రామస్తుడు
8వ వార్డు మెంబర్, ముచ్చర్ల శ్రీను

లోపించిన పారిశుద్ధ్యం, మరుగున పడిన వీధి వాడలు, శానిటేషన్ పనులు శూన్యం, శుభ్రం చేయని తాగునీటి ట్యాంకులు, నాటిన మొక్కలకు నీళ్లు పోయడం మార్చారు, ఆరు నెలలు గడుస్తున్నా చెత్త సేకరణ నోచుకోని గ్రామపంచాయతీ ట్రాక్టర్, ఎక్కడి సమస్యలు అక్కడనే, గ్రామసభ నిర్వహించాలని ఆగస్టులో ఎంపీడీవో కు వినతి పత్రం, స్పందించనీ అధికారులు, రాయిచేడ్ గ్రామ దుస్థితిపై ఉన్నతాధికారులను కోరిన పట్టించుకోవడంలేదని వారు తెలిపారు.



మార్పు కోరిన మక్తల్ ప్రజలు



నవతెలంగాణ ఆత్మకూరు

ఇటీవల జరిగిన ఎన్నికల్లో మక్తల్ ప్రజలు మార్పు కోరినట్లు తెలుస్తోంది. మక్తల్ నియోజక వర్గంలో శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు నియోజకవర్గంలో పోటీల్లో ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి, బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బీజేపీ నుంచి జలంధర్ రెడ్డి, బీఎస్పీ నుంచి వర్కటం జగన్నాథరెడ్డి ఎన్నికల్లో పోటీలో ఉన్నారు. వీరితోపాటులో స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీలో ఉన్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోటీ జరిగినది. ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ పథకాలు గెలిపిస్తాయని తెలియజేసిన ఫలితం లేకపోయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజలు మార్పుకుంటున్నారని , తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని వివిధ సందర్భాల్లో ప్రచారాల్లో కొనసాగిస్తూ వచ్చారు.పోలింగ్ జరిగిన తర్వాత ఫలితాలను విశ్లేషిస్తే నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉన్నాయి. నియోజకవర్గం మొత్తంలో 284 పోలింగ్ కేంద్రాలు ,2,42,2,254 ఓటర్లలో 18,6,860 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంలో 77.13శాతం పోలింగ్ నమోదైంది. ఊట్కూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ అధిక్యాత సాధించింది, అదేవిధంగా ధన్వాడ మండలంలో బీజేపీ ఆధిక్యత సాధించింది, మిగతా అన్ని మండలాలో కాంగ్రెస్ పార్టీ అధికృత సాధించింది. మాగనూరు, మక్తల్, ఆత్మకూరు, అమరచింత, మరికల్ , కృష్ణ మండలంలో స్వల్పమెజార్టీతో మొత్తం మీద నియోజకవర్గంలో 17,525 మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరి విజయం సాధించారు. దీనిని బట్టి మక్తల్ నియోజకవర్గ ప్రజలు మార్పులు కోరినట్లు స్పష్టమైతుంది.

డీఎస్పీని కలిసిన నాయకులు

నవతెలంగాణ - మదనాపురం



తెలంగాణ పేదల తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన అమ్మాపూర్ కురుమూర్తి స్వామి ఆలయంలో మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు మహేందర్ నాయుడు, ఆయా మండలాల నాయకులు ఆదివారం డీఎస్పీ కిషన్‌ను మర్యాద పూర్వకంగా కలుకున్నారు. ఈ సంధర్భంగా పూజల తరువాత నియోజకవర్గంలోని ఆయా పార్టీల అంశాలపై ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ వీపనగండ్ల

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏఎస్ఐ చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేసి పత్రాలు సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు . ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా కారు నడిపే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సైబర్ నేరగాళ్ల కు ప్రజలు, గ్రామస్తులు, యువకులు, యువకులు మోస పోవద్దని , అలాంటి వారిని గుర్తించి తమకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. చిన్నపిల్లలు వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ద్విచక్ర వాహనదారులు గుర్తు తెలియని వ్యక్తులు లిఫ్ట్ ఇచ్చి తీసుకువెళ్తామని చెప్పి దొంగతనాలకు పాల్పడుతున్నారని, వారి పట్ల జాగ్రత్త ఉండాలని పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేటలో ఏ పార్టీ గెలిస్తే...

- రాష్ట్రంలో అదే వస్తుంది..!?
- బల్మూరు ప్రజల బలమైన నమ్మకం

నవతెలంగాణ -బల్మూరు

అచ్చంపేట ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం లో 1962లో ఎన్నికల్లో అప్పట్లో పటేల్ పట్వారి వ్యవస్థ ఉండేది. బల్మూరు తో పాటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి నాగన్న ఎవరో కూడా అంతగా తెలియనప్పటికీ పార్టీ పై అభిమానంతో ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. మండలం నుండి అప్పట్లో అధిక ఓట్లు కాంగ్రెస్ పార్టీకి దత్యాన్ని చర్చించుకుంటున్నారు. 1967-72 లో కాంగ్రెస్ అభ్యర్థి పుట్టపాక మహేంద్ర నాథ్ ఎన్నికల సమయంలో కూడా బల్మూరు కొండనాగుల అనంతవరం తుమ్మెన పేట గట్టు మెన్ జినుకుంటా వంటి గ్రామాల్లో వెలమ సామాజిక వర్గం వారు అధికంగా ఉండడంతో కాంగ్రెస్ బలంగా ఉండేదని ఇప్పటికీ చర్చించుకుంటున్నారు. ఆయా గ్రామాల ప్రజలను కాంగ్రెస్ వైపు ఆకర్షితులను చేసి మహేంద్ర నాతో రెండుసార్లు విజయం సాధించేందుకు దోహదపడ్డారు. 1978లో ఆర్ ఎం మనోహర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొద్ది కాలానికి 1983లో 85 లో తెలుగుదేశం పార్టీ తరఫున మహేందర్ నాథ్ రెండు సార్లు విజయం సాధించారు. అప్పట్లో తెలుగుదేశం పార్టీ కొత్తగా రావడంతో రెండు అవకాశాలు ఇచ్చారని చర్చించుకుంటున్నారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా కిరణ్ కుమార్ గెలువగా.. 1994 - 99 లో తెలుగుదేశం పార్టీ తరఫున పి రాములు రెండుసార్లు ఎన్నికయ్యారు. 2004లో మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ వంశీకృష్ణ గెలుపొందారు. 2009లో టిడిపి అభ్యర్థిగా పి రాములు మరోసారి గెలుపుండగా.. 2014 -18 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు విజయం సాధించారు. ఏది ఏమైనా పటికి అచ్చంపేట నియోజకవర్గంలో మూడవసారి హ్యాట్రిక్ సాధించినవారు లేరని చెప్పుకుంటున్నారు. మండలంలో కాంగ్రెస్ టీఆర్ఎస్ మధ్యనే గట్టి పోటీ ప్రచారం జరుగుతుంది. మండలంలో 38,768 మంది జనాభా ఉండగా 20వేల 97 పురుషులు 18671 స్త్రీలు ఉన్నారు. 54 .21 శాతం అక్షరాస్యత ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి . ఈ సందర్భంలో ఒకరిని మించి ఒకరు ప్రచారాలు.. చేరికల కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.



' అచ్చంపేట నియోజకవర్గం లో ఏ పార్టీ విజయం సాధిస్తే ఆ పార్టీ రాష్ట్రంలో అధికార పార్టీ అవుతుందని బల్మూరు మండల ప్రజల గట్టి నమ్మకం. అలాగే అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజల నమ్మకం కూడా అంటున్నారు పలువురు. గతంలో జరిగిన ఎన్నికలను పరిశీలించినట్లయితే ఒక రకంగా ఇదే నిజం అనిపిస్తుంది. నాటి నుండి నేటి వరకు మండలంలో కాంగ్రెసెకు ప్రజల మద్దతు ఉందని ఈసారి కూడా అచ్చంపేటలో కాంగ్రెస్ విజయం ఖాయమని కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చేది కూడా కాంగ్రెస్సే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. మండలంలో బి.ఆర్.ఎస్ పార్టీ గతంలో కంటే మెరుగైందని మండల ప్రజల మద్దతు ఓటింగ్ మాకే ఉంటుందని అచ్చంపేటలో బి.ఆర్.ఎస్ గెలుస్తుందని ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో అధికారంలోకి వస్తున్నామని బి.ఆర్.ఎస్ నాయకులు చెప్పుకుంటున్నారు. ఇరు పార్టీల వారు ఎవరి ధీమా వారు వ్యక్తం చేసుకుంటుండగా మండల ప్రజల అభిప్రాయ వైనం నవ తెలంగాణ కథనంలో...

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
సోమవారం డిసెంబర్ 11, 2023 www.navatelangana.com

ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి శుభాకాంక్షలు



తిమ్మాజిపేట : మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం గోరిట గ్రామానికి చెందిన ముసలి దామోదర్ రెడ్డి గుమ్మకొండ గ్రామానికి చెందిన మాజీ పార్టీ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి లు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో కలిసి బొక్కే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై చర్చించరు.

ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస పరీక్ష



కంద నూలు : నాగర్ కర్నూలులో ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస) రాతపరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నమోదు చేసుకున్న మొత్తం 649 మందికి గానూ 614 మంది విద్యార్థులు హాజరయ్యారు. 35 మంది గైర్హాజరయ్యారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ హైస్కూల్ మూడు పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు చెప్పారు.ఈ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి సంవత్సరం రూ. 12 వేల వరకు ఐదు సంవత్సరాల పాటు ఉన్నత చదువులకు స్కాలర్షిప్ అందనున్నట్లు ఆయన తెలిపారు.

అచ్చంపేట పోలీస్ శాఖలో ప్రక్షాళన...?

నవతెలంగాణ అచ్చంపేట

భారత రాష్ట్ర సమితి 10 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు అచ్చంపేట నియోజకవర్గం లో ప్రధాన ప్రత్యక్ష పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ ను వివిధ కార్యక్రమాలు చేస్తుండగా పోలీసులు అడ్డుకొని ఇబ్బందులకు గురి చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన కార్యక్రమాలు సైతం అచ్చంపేటలో చేయకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తల పైన కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కు అనుకూలంగా ఎస్సై, సిఐ లు వ్యవహరిస్తున్నారని గతంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బహిర్గతంగా ఆరోపించారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణఅధిక మెజార్టీతో గెలుపొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఈ క్రమంలో గతంలో ఏ మండలంలో ఎస్.ఐ , సిఐ లు ఎన్ని ఇబ్బందులకు గురి చేశారో గుర్తు చేసుకుంటున్నారని తెలుస్తుంది. ప్రణాళిక రూపొందించుకొని వారిని ఇక్కడి నుంచి బదిలీ చేసే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీలో జరుగుతుందని చర్చించుకుంటున్నారు. అయితే అప్పుడు ఇబ్బందులకు గురిచేసిన ఎస్సై లను , సీఐలను అక్కడనే ఉంచి వారితో అనుకూలంగా పని చేయించుకోవాలని కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యే వంశీకృష్ణకు సూచిస్తున్నట్లు తెలుస్తుంది. ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా అచ్చంపేటలో తీన్మార్ మల్లన్న పర్యటించారు. సభలో ఉద్దేశించి మాట్లాడుతూ..వంశి కృష్ణ అన్నా నీవు గెలిచిన తర్వాత ఇన్నాళ్లు మనలను, కార్యకర్తలను సూచించారు ఇబ్బందులకు గురిచేసిన ఒక్క పోలీసోడు ఇక్కడ ఉండొద్దు అంటూ సూచించాడు. అప్పుడు కార్యకర్తలు నాయకులు కేరింతలు పెట్టారు. అనుకున్నట్టుగానే వంశీకృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో కచ్చితంగా అచ్చంపేట పోలీస్ శాఖలో ప్రక్షాళన జరుగుతుందని చర్చ బలంగా జరుగుతుంది.

మైసమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కుటుంబ సభ్యులు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోని పల్లి గ్రామ శివారులో వెలసి కోరిన కోరికలు తీర్చే తల్లిగా పేరొందిన నాయనోని పల్లి మైసమ్మ దేవతను ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కుటుంబ సమేతంగా మైసమ్మ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయ ఈవో రంగారావు, దేవాలయ కమిటీ సభ్యులు, దేవాలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ ఈవో రంగారావు ఎక్సైజ్ శాఖ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దేవతను కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాక ఈ దేవతను దర్శించుకోవడానికి మన రాష్ట్రం నుండే కాక పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని తెలిపారు.ఆయన వెంట ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ , జెడ్పిటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య , పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ పెద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శంసు,యాదగిరి యాదవ్, ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

వైద్య సాయం 10 లక్షలు ఇవ్వడం పేదలకు వరం

- కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు మధుకర్ రెడ్డి



నవతెలంగాణ-అచ్చంపేట

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలను అందులో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి చేయూత రెండు గ్యారెంటీలను అమలు చేశామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మధుకర్ రెడ్డి అన్నారు. ప్రధానంగా చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం 10 లక్షల రూపాయలు ఇవ్వడం పేదలకు వరమని కొనియాడారు.కార్పొరేటు ఆస్పత్రులల్లో పేదలకు ఇబ్బందులు లేకుండా వైద్యం అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు.

అచ్చంపేట పురపాలక సంఘంలో లుకలుకలు...?

చైర్మన్ గిరి పై అవిశ్వాసం యోచన..?

నవతెలంగాణ-అచ్చంపేట

రాష్ట్రవ్యాప్తంగా నియోజక వర్గం శాసనసభ ఎన్నికలు ముగిశాయి. అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా డాక్టర్ వంశీకృష్ణ గెలుపొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది. పది ఏళ్ల బారాస ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అచ్చంపేట మున్సిపాలిటీలో చైర్మన్ గా.. బారాస అభ్యర్థి నరసింహ గౌడ్ ను ఎన్నుకున్నారు.అచ్చంపేట మున్సిపాలిటీలో 20 వార్డులు ఉన్నాయి. 13 మంది కౌన్సిలర్లు బారాస పార్టీ నుండి గెలుపొందారు.6మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారు. ఒక కౌన్సిలర్ బిజెపి నుండి గెలుపొందాడు. అయితే ఇప్పటికే... ఐదో వార్డ్ కౌన్సిలర్ , వైస్ చైర్మన్ భర్త విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో కాంగ్రెస్ కౌన్సిలర్ సంఖ్య 8 చేరుకుంది. మరో నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరితే కాంగ్రెస్ కౌన్సిలర్ల



మెజార్టీ పెరుగుతుంది. దీంతో చైర్మన్ గిరి పై అవిశ్వాసం తీర్మానం ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్ కు అప్పగించే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలోని కొందరు మునిసిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానాన్ని తొలగించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2019 మున్సిపల్ యాక్ట్ ముందు నిబంధనలు ప్రకారం అమలు చేయాలని స్పష్టంగా తీర్పునిచ్చిందనీ అవిశ్వాసం పెట్టుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుపుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో మెజార్టీ గల కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పైన కలెక్టర్ కు ఆపిల్ చేసుకునే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు. అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ నలుగురు కలిసిన మునిసిపల్ చైర్మన్ పైన అవిశ్వాసం పెడుతున్నారని చర్చ జరుగుతుంది. ఇప్పటికే కొందరు కౌన్సిలర్లు సమావేశం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలు, రాజకీయ నాయకులు ఆసక్తితో వేచి చూస్తున్నారు.

కాంగ్రెస్ ప్రజాస్వామ్య పరిపాలనను అందించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవ తెలంగాణ- కందనూలు

.కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చుతూ ప్రజా పరిపాలన అందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించాలని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలన్నారు. ప్రజల ఆలోచన కనుగుణంగా ప్రభుత్వం నడపాలని నియంతృత్వ విధానాల వైపు అడుగులు వేయవద్దని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమకారులపైనే పెట్టిన కేసులను కాకుండా ప్రజా ఉద్యమాలలో ప్రభుత్వం పెట్టిన కేసులను కూడా ఎత్తివేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్రంలో బీజేపీ , ఎంఐఎం దాని ఎదుగుదలను నియంత్రించే విధంగా కాంగ్రెస్ విధానాలు ఉండాలన్నారు. లౌకిక ప్రజాస్వామ్య సామ్యవాద ఆలోచన విధానాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ ,దేశనాయక్ ,శ్రీ ఆంజనేయులు ,బి



ఆంజనేయులు ,జిల్లా కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్, బాల్‌రెడ్డి ,మల్లేష్ ,శంకర్ నాయక్, అశోక్ ,శివ వర్మ, దశరథం, నరసింహ బాలస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం ప్రజల విజయం

నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ



నవ తెలంగాణ - కందనూలు

ధన బలం కట్టే జన బలం గొప్పదని, ఆరోగ్య శ్రీ సేవలు మరింత విస్తరిస్తామని, కాంగ్రెస్ విజయం ప్రజల విజయమని అచ్చంపేట ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్సార్ ను మరిపించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజా రంజక పాలన అందిస్తామన్నారు. నియంత రాజులుగా వ్యవహరించిన బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు ప్రజలే కసితో కాంగ్రెస్ పార్టీని ఓట్లు వేసి గెలిపించారని ఇది కాంగ్రెస్ విజయం మాత్రమే కాదని ప్రజా విజయమన్నారు. నియోజకవర్గంలో ఉన్న క్యాంపు కార్యాలయాలు మరో పది రోజుల్లో ప్రజాభవనాలుగా మారి ప్రజా దర్బార్ కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఆరోగ్యశ్రీ సాయం పెంపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇప్పటికే రెండు గ్యారెంటీలు చేస్తున్నామని తెలిపారు. మరికొన్ని వంద రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘనమైన మెజార్టీతో గెలిపించిన జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు రోహిణి సుమిత్ర ,పట్టణ కౌన్సిలర్ నిజాం,కోటయ్య హబీబ్ తదితర కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య హైస్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి:టీపీటీఫ్

నవ తెలంగాణ- అచ్చంపేట

విద్యాహక్కు చట్టం నకు అతిక్రమిస్తు చట్టానికి విరుద్ధంగా రెండవ శనివారం, ఆదివారాలు క్లాసులు నిర్వహించడమే కాకుండా, పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులను సెలవును వాడుకోనివ్వకుండా కాన్వసింగ్ పేరు తో ఇంటింటి ప్రచారం చేయిస్తున్నారని టీపీటీఫ్ అధ్యక్షులు రవి నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆదివారం పాఠశాల ముందు టీపీటీఫ్ నేతలు ఆందోళన చేశారు. ఇట్టి విష సంస్కృతి ఇతర పాఠశాలలకు పాకుతుంది. మరియు అంతేకాకుండా సెలవులలో విద్యార్థులకు క్లాసులు నిర్వహించడం వలన ఇతర పాఠశాల విద్యార్థుల పేరెంట్సు కూడా సెలవులలో పాఠశాల నిర్వహించమని చెప్పే అవకాశం లేకపోలేదు. అంతేకాకుండా దసరా సెలవులలో కూడా ఉపాధ్యాయులను కాన్వసింగ్ పేరుతో ఇబ్బందులు కలిగించినారు. ఇట్టి విషయంపై ఎంఈఓ కార్యాలయం నుండి అధికారులు వచ్చి పరిశీలించడం జరిగింది. అంతేకాకుండా ఎలక్షన్ రోజు కూడా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు స్కూల్ నిర్వహించినారు.ఈ విషయం పై టీపీటీఎఫ్ సంఘం వెళ్లి అడగగా దురుసుగా సమాధానం తెలిపారు. మా ఇష్టం మేము నిర్వహించుకుంటా మనీ తెలుపుతున్నట్లు వారు తెలిపారు. విద్యాధికారులు స్పందించి పాఠశాల యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మేకల రమేష్



నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ ముదిరాజ్ సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మేకల రమేష్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కొల్లాపూర్ చౌరస్తాలోని నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షుడు చింతకాయల రామస్వామి కాంప్లెక్స్ లో జిల్లా ముదిరాజుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మేకల రమేష్, గౌరవాధ్యక్షులుగా జింకల గణేష్, ఉపాధ్యక్షులుగా అచ్చంపేటకు చెందిన వద్ది చంద్రమౌళి, కొల్లాపూర్ కు చెందిన గిరిధర్ లను ఎన్నుకున్నారు. అదేవిధంగా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా మాంఢ్ల ప్రవీణ్ కుమార్, సలహాదారులుగా పెద్దపులి సుదీర్, కోశాధికారిగా సునిగిరి సురేష్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ కలిసికట్టుగా ఉండి ముదిరాజుల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ముదిరాజ్ బంధువులు యాదయ్య, నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షుడు చింతకాయల రామస్వామి, కట్టా శ్రీనివాసులు, కోట్ల శేఖర్, కాసారం సత్యనారాయణ, శివ, తిరుపతయ్య, జలంధర్, ప్రదీప్, గోవర్ధన్, కురుమూర్తి ఆంజనేయులు, రవి, రాము, పిట్టల రాములు, కోదండం, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ -కోడేరు

మండలం లోని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సంబంధించిన తీగలపల్లి కీర్తిశేషులు పగిడాల రాములు కుటుంబానికి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన గ్రామపంచాయతీ కార్మికులందరూ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి .రాములు ప్రధాన కార్యదర్శి సాయిబాబు మండల సహకార్యదర్శి వెంకటేష్ మండల కోశాధికారి శ్రీనివాసులు మండల కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా కుచుకుళ్ల డాక్టర్ రాజేష్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాకు వస్తున్న సందర్భంగా విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్ అన్నారు. ఆదివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాకు మొట్టమొదటిసారిగా వస్తున్న సందర్భంగా మండల పరిధిలోని ఉదయం 8 గంటలకు మరికల్ గ్రామం నుండి నాగర్ కర్నూల్ వరకు స్వాగతోత్సవ ర్యాలీ ఉంటుంది.ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రావుఫ్ మాధవులు లక్ష్మీనారాయణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాళ్ల వరుణ్ శివ ఆసిబ్ తదితరులు వున్నారు.

డోలనారోహణ కార్యక్రమంలో మంత్రి జూపల్లి



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని పీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి మనువడు చిరంజీవిని దీవించారు. ఆయన వెంబడి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి, బీరం శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, బాలింగాచారి, వెంకటరెడ్డి, మాజీసింగిల్ విండో చైర్మన్ బాలస్వామి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శశికళ శివశంకర్, వార్డు సభ్యులు ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ ఆచారి తదితరులు ఉన్నారు.

సీఎంని కలిసిన వంగూరు జడ్పీటీసీ

నవ తెలంగాణ- వంగూరు

వంగూరు మండల జడ్పీటీసీ కేవీఎన్ రెడ్డి కొండారెడ్డిపల్లి ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డినీ ఆదివారం కొండారెడ్డిపల్లి వాసి అయినటువంటి వంగూరు మండల్ జడ్పిటిసి పీసీసీ సభ్యులుకేవీఎన్ రెడ్డి మర్యాదగాపూర్వకంగా కలిసి వారిని కొండారెడ్డిపల్లిలో పౌర సన్మానం కోసం రావాల్సిందిగా ఆహ్వానించినారు .వారు సానుకూలంగా వ్యక్తం చేస్తూ త్వరలో తేదీ ప్రకటించి కొండారెడ్డిపల్లికి వస్తానని హామీ ఇచ్చారు.



నేటి నుంచి బడిబయట పిల్లల గుర్తింపు సర్వే

- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఎండి షర్ఫుద్దీన్
- ప్రాథమిక స్థాయిలో 6- 14 ఏళ్లలోపు బడీడు పిల్లలను, సెకండరీ స్థాయిలో 15-19 ఏళ్లలోపు పిల్ల లను వేర్వేరుగా గుర్తించాలి

నవతెలంగాణ- కందనూలు

విద్యాశాఖ ఈ నెల 11 నుంచి జనవరి 10 వరకు ప్రత్యేక కార్యక్రమం చేప డుతోంది. బడిబయట పిల్లల గుర్తింపు పేరిట(అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్- ఓఎస్సీ) సర్వేను చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసిందని . జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఎండి షర్ఫుద్దీన్ అన్నారు. జిల్లా కేంద్రంలో దీంతో జిల్లా విద్యా శాఖ అధికారులు ఆ దిశగా చర్యలకు ఉపక్రమించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా పాఠశాలలకు రాని, మొత్తానికి బడిలో చేరని పిల్లలను తేల్చేందుకు విద్యాశాఖ సమాయత్త మైంది. ఏటా విద్యాశాఖ రెండు పర్యాయాలు సర్వే చేపడుతోంది. ఇప్పటికే ఈ ఏడాది జనవరిలో సర్వే నిర్వహించగా.. తాజాగా రెండో విడత సర్వేకు జిల్లా విద్యాశాఖ కార్యాచరణ రూపొందించింది. ఇందుకుగాను మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీ(క్లస్టర్ రీసోర్స్ పర్సన్)లకు శిక్షణ పూర్తి చేశారు. ఈ నెల 11 నుంచి జనవరి 10 వరకు విద్యాశాఖ పరిధిలోని సమగ్ర శిక్ష కింద పనిచేసే సీఆర్పీలు క్షేత్ర స్థాయిలో ఇంటింటా తిరిగి వివరాలు సేకరిస్తారు. ప్రాథమిక స్థాయిలో 6- 14 ఏళ్లలోపు బడీడు పిల్లలను, సెకండరీ స్థాయిలో 15-19 ఏళ్లలోపు పిల్ల లను వేర్వేరుగా గుర్తించి జాబితా రూపొందిస్తారు. వివరాలను సంబంధిత ప్రొఫార్మాలో నమోదు చేయాలి. తదనంతరం జాతీయస్థాయిలో రూపొందిం చిన ప్రబంధ్ పోర్టల్ లో రోజు వారీగా బడిబయట పిల్లల వివరాలను నమోదు చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఎండి షర్ఫుద్దీన్ తెలిపారు.

గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం.. ?!

- కొత్త రిజర్వేషన్లు కొనసాగింపు..?!



మరికల్ : కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. పేట జిల్లాలో గతంలో ప్రకటించిన రిజర్వేషన్లు రద్దు పరచి కొత్త రిజర్వేషన్లు ప్రకటించనున్నారని చర్చలు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలకు 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రస్తుతం కొనసాగుతున్న పాలకవర్గం పదవీకాలం 2024 జనవరి 31న ముగుస్తుంది. 2024 ఫిబ్రవరి నుంచి నూతన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నిక కావలసి ఉంటుంది. 2018 లో పాలకవర్గం రిజర్వేషన్ 5 సంవత్సరాలకు ఒక కాలపరిమితి, మరొక 5 సంవత్సరాలకు 2 పర్యాయములు సర్పంచులు, వార్డు సభ్యులు 10 సంవత్సరాల కాలానికి ఒకే రిజర్వేషన్ కొనసాగుతుందని చట్టం చేయడం జరిగింది. ఈ విధానం రూపొందించిన బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం మారింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతున్న ప్రభుత్వం గత ప్రభుత్వం రూపొందించిన10 సంవత్సరాల కాలపరిమితి, రెండు పర్యాయాల రిజర్వేషన్ మారుస్తుందా...? లేదా అనేది రాజకీయ నాయకుల సమాలోచన గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సిద్ధమవుతున్న ఆశావాహులు ఆశతో రిజర్వేషన్ మారుతుందా...? లేదా అని రాజకీయ నాయకులు సందిద్ధంలో ఉన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ, జనరల్, మహిళా రిజర్వేషన్ ఆశావాహులు అవకాశం కోసం వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ వద్ద 224 నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు గురించి గవర్నర్ సంతకం కోసం ఫైల్ పెండింగ్లో ఉంది. ఎన్నికల నోటిఫికేషన్ సమయం వరకు నూతన 224 గ్రామ పంచాయతీల ఏర్పాటు గురించిన పెండింగ్ ఫైల్ పై సంతకం పెడితే మొత్తం 12,769 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒకవేళ గవర్నర్ సంతకం కానీ 224 నూతన గ్రామపంచాయతీలో ఏర్పాటు గురించిన అంశం పెండింగ్లో ఉంటే పాత గ్రామ పంచాయతీలు అయిన 12,769 గ్రామపంచాయతీలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2024వ సంవత్సరం ఎన్నికల సంవత్సరంగా మారనుంది. 2024 గ్రామపంచాయతీ ఎన్నికలు, మండల పరిషత్తు ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్ ఖాళీ అయినా శాసనమండలి సభ్యుల ఎన్నిక, పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి. నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి గతంలో బీసీకి రిజర్వేషన్ కాగా ప్రస్తుతం జనరల్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేటలోని మరికల్ మండల కేంద్రంలో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. అలాగే ధన్వాడ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి గతంలో జనరల్ ఉండగా, ప్రస్తుతం బీసీ జనరల్ కు రిజర్వేషన్ అయ్యే అవకాశాలు ఉన్నాయని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

మహాలక్ష్మీ పథకంను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే

- జెండా ఊపి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ : మహాలక్ష్మి పథకంను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఆదివారం అలంపూర్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో మహాలక్ష్మి పథకంను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు వయస్సుతో భేదం లేకుండా ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్, డీఎంహెచ్ఓ డాక్టర్ శశికళ, జెడ్పీ సీఈఓ ముషాయిదా బేగం, గద్వాల బస్సు డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కరపత్రాల ఆవిష్కరణ..

కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంకు సంబంధించిన కరపత్రాలను అలంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఎమ్మెల్యే విజయుడు ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సయ్యద్ పాషా, వైద్యులు లక్ష్మన్న, మహేష్, హెడ్‌నర్సు సుబ్బలక్ష్మమ్మ , ఫార్మసిస్టు నరసింహ,హాస్పటల్ సిబ్బంది శివకుమార్, మనోజ్ పాల్గొన్నారు.

మెడికల్ షాప్ పారంభం



ఉండవల్లి : అల్లంపూర్ చౌరస్తాలో ప్రైవేట్ మెడికల్ షాపును స్థానిక ఎమ్మెల్యే విజయుడు రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు. అలంపూర్ చౌరస్తాలో వడ్డేపల్లి మండలం, రామాపురం గ్రామానికి చెందిన జహంగీర్ మెడికల్ షాపును అందుబాటులో ఉండే విధంగా మందులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అల్లంపూర్ నియోజకవర్గంలోని మందుల అవసరం ఉన్న వాళ్ల ఈ అవకాశాన్ని సద్వి ని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం



ఊట్కూర్ : మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డిని ఉట్కూరు మండలం కాంగ్రెస్ నాయకులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వాకిటి శ్రీహరిని, ప్రశాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి , లింగం , దత్తు , ఖాదర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి.. రైతు మృతి

ఉండవల్లి : మండలంలోని తక్కశీల గ్రామంలో బోయ ఈరమ్మ బిసన్న దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. కుమారుడు లోకేషన్ మందలించగా పొలం దగ్గర ఉన్న పురుగుమందు తాగినట్లు తెలిపారు. ఎస్సై బాలరాజు, పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం ఎనిమిదిన్నరకు లోకేష్ ఇంటి దగ్గర తల్లి దండ్రులు డబ్బులు వృథా చేస్తున్నావని పెళ్లికి చేసిన బాకీ కట్టుకోమని చెప్పగా క్షణికా ఆవేశంతో భార్యను భీమేశ్వరుని బండిమీద తీసుకువెళ్లి పొలం దగ్గర ఉన్న పురుగుల మందు సేవించినట్లు తెలిపారు. అడ్డుపడగా భార్యను కొట్టడంతో ఆమె ఏం చేయలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. మందు తాగిన వెంటనే కర్నూల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స నిమిత్తం ఆదివారం మధ్యాహ్నం సమయంలో మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరంలో కరీఫ్‌లో సాగు చేసిన ఉల్లిగడ్డ పంటను అమ్ముకొని వచ్చి డబ్బులు వృథా చేస్తున్నావని ఆవేదనతో తల్లిదండ్రులు మందలించినట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎమ్మెల్యేకు వినతి



మరికల్ : మరికల్ మహబూబ్‌నగర్ జిల్లా వరప్రదాయని కోయిల్ సాగర్ ప్రాజెక్టు నీటిని యాసంగి పంటకు వదలాలని మరికల్ మండలం పూసల్ పహాడ్ గ్రామ రైతులు నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డిని ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూసల్ పహాడ్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కోయిల్ సాగర్ ఆయకట్టు కింద ఉన్న రైతుల కోరిక మేరకు.. యాసంగి పంటకు నీటిని వదలాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ఈ విషయపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూసలపాడు గ్రామ ఆయకట్టు రైతులు వెంకట్ రెడ్డి, కృష్టారెడ్డి, రాములు, బసిరెడ్డి, భగవంతు, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి బాటలు

- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి





నారాయణపేటటౌన్: అందరం కలిసి నారాయణపేట నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేద్దామని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా డాక్టర్ చిట్టెం పర్ణక రెడ్డి గెలుపొందిన మొదటిసారిగా జిల్లా కేంద్రానికి రావడంతో స్థానిక బస్టాం డ్‌లో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సహాయం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలం గాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల్లో మహిళలకు పెద్ద పీట వేసి ముందస్తుగా మహా లక్ష్మి పథకాన్ని అమలు చేయడం ఆనందకర విషయం అన్నారు. తెలంగాణలో ప్రతి మహిళ ఉచితంగా బస్సులో ప్రయాణించవచ్చన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 9 డిసెంబర్ సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర మహిళల కోసం ఎన్నికలలో ఇచ్చిన ఆరు పథకాలలో రెండు పథకాలను ప్రారంభి ంచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేసినట్లు పేర్కొన్నారు.పేద విద్యార్థులు చదువుకోవడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు డబ్బులను వెచ్చించి వెళ్లేవారని, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు తరువాత స్కూళ్లకు, కళాశాల లకు వెళ్లే అక్కా చెల్లెళ్లకు ఉచితంగా ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలను వినియో గించుకునేందుకు ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచడం జరిగిందన్నారు. నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులున్న ప్రభుత్వ ఆసుప త్రుల్లో వైద్యంతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్యాన్ని అందిచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముం దుకు వెళ్తున్నట్లు తెలిపారు. నేను వైద్యురాలినే కాబట్టి జిల్లా యంత్రాంగం సహాయంతో జిల్లాలోని ప్రభుత్వ ఆసుప త్రుల్లో సహాయ సహకారాలు అందించడానికి నేను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. అనంతరం మహిళలకు ఉచిత టికెట్ లను అందజేసి రిబెన్ కట్ చేసి జెండా ఊపి ప్రారం భించారు. ఎమ్మెల్యే దంపతులు ఇద్దరు అంబేద్కర్ చౌరస్తా వరకు బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ లక్ష్మి సుధా, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్, ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేట్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, ఆర్టీసీ అధికారులు, పట్టణ, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లా అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాను అభివృద్ధికి కృషి చేస్తామని నారాయణపేట ఎమ్మెల్యేగా డా. చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. నారాయణపేట ఎమ్మెల్యేగా డా. చిట్టెం పర్ణిక రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆదివారం మొదటి సారీ నారాయణపేట జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు సింగారం చౌరస్తా నుంచి నారాయణపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా నాన్నగారైన స్వర్గీయ చిట్టెం వెంకటేశ్వర రెడ్డి, తాత స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వెనుకబడిన జిల్లా అనే పేరును తొలగిస్తామని అన్నారు. అభివృద్ధి పథంలో ముందుచుతామన్నారు. జీవో నెంబర్ 69 అమలు చేసే విధంగా పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. జీవో 69 ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి అమలయ్యే విధ ంగా చేస్తానని అన్నారు. జీవో నెంబర్ 69 ద్వారా నారా యణపేట కొడంగల్ మక్తల్ ప్రాంతాలకు సాగు, తాగు నీటి కొరత తీరుతుందని అన్నారు. నియోజకవర్గంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ , ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. చిట్టెం కుటుంబం, కుంభం కుటుంబాలకు సహకరించిన వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఇప్పుడే ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు స్వీకరించానని, రాబోవు రోజులలో నారాయణపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే విధంగా అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. నియోజకవర్గంలోని కోటకొండ, కానుకుర్తి, గార్లపహాడ్ గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీలను నెరవేరుస్తామని అన్నారు. ముందుగా మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను ప్రారంభించామని అన్నారు. మిగతా నాలుగు పథకాలను వంద రోజులలో పూర్తి చేస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉదయం ఉచిత బస్సును ప్రారంభించారు. నారా యణపేట ను పూర్తిగా వలసలు లేకుండా చేస్తామని అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎండీ సలీం, మాజీ ఏఎంసీలు సుధాకర్, బండీ వేణుగోపాల్, మాజీ ఎంపీపీ సదాశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట్ల రామ్మోహన్‌రెడ్డి , కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ పథకం ప్రారంభం : జెడ్పీ చైర్‌పర్సన్



ధరూర్ : గద్వాల పట్టణంలోని 24వ వార్డ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి పేద కుటుంబానికి ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల బీమా పథకాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ వయో భేదం లేకుండా మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేయవచ్చని అన్నారు. తెలంగాణ ప్ర భుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో మొదటి పథకం మహాలక్ష్మి చేయూత పథకాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం ప్రవే శపెట్టడం జరిగిందన్నారు. మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షలు తో ఆరోగ్యశ్రీ ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులలో వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, గంజిపేట్ శంకర్,బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, మధుసూదన్ బాబు, బండ్ల రాజశేఖరరెడ్డి, కౌన్సిలర్లు వసీమ బేగం ఇసాక్, కబీర్ దాస్ అనిత నరిసింహులు,కో ఆప్షన్ మెంబర్ మరియమ్మ తిమోతి, ఎల్లప్ప, నాగేంద్ర యదవ్, పులిపాటి వెంకటేష్,భాస్కర్ యదవ్,అన్వర్, అత్తీయ, మోహన్ యాదవ్, గోపాల్,గట్టు శ్రీనాథ్,గడ్డం శ్రీను, మాల శ్రీనివాసులు, కరాటే సత్యం, నాగ శంకర్, షఫీవుల్లా, జగదీష్, ఇక్బాల్, జహంగీర్, జమల్, ఎస్పీ దేవరాజు, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖరరెడ్డి, దడవాయి నరిసింహులు,రాఘవేంద్ర రెడ్డి,భాస్కర్ రెడ్డి, మోహిన్, ఆనంద్ గౌడ్,గోపాల్ వర్మ మనోజ్, జయ కృష్ణ, బిల్డర్ రామకృష్ణ, నాగరాజు, ఆనంద్ , జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా.కిషోర్, ఆర్టీసి డి.ఎం. మంజుల,డాక్టర్ రాధిక, ఇషారుత్ పాల్గొన్నారు.



జెడ్పీ చైర్‌పర్సన్‌కు కృతజ్ఞతలు..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద రూ. 10లక్షల వైద్య సేవలు అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అ మలు చేసిన సందర్భంగా గద్వాల పట్టణంలోని జెడ్పీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ కు మల్దకల్ మండలంలోని నీలి పల్లి గ్రామానికి చెందిన మహిళలు జెడ్పీ చైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు.

ట్రాఫిక్ అంతరాయం..

- ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రయాణికులు



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆదివారం ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దగ్గర ప్రాజెక్టు రోడ్డు రహదారిపై ట్రాక్టర్ గడ్డిలోడుతో రావడంతో అటుపక్క బస్సు.. ఇటుపక్క ట్రాక్టర్‌లో గడ్డితో నిండుకొని ఉండడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. జూరాలపై రోడ్డు ఇరుకుగా ఉన్న సందర్భ ంలో అధికారులు సూచిక బోర్డు పెట్టకపోవడంతో ఎడాపెడా లోడు బండ్లు, లారీలు తదితర లోడ్‌లతో వాహనాలు రాకపోకలు కొనసా గిస్తున్నాయి. అనుకోకుండా ట్రాఫిక్ అంతరాయం అవు తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొం టుం దని ప్రయాణికులు పేర్కొం టు న్నారు. జూరాల ప్రాజెక్టుపై గడ్డి ట్రాక్టర్ ఎదురుగా రావడంతో ఇబ్బందులు పడ్డ గద్వాల డిపో ఆర్టీసీ బస్సు డ్రైవర్.. జూరాల ప్రాజెక్టు పై రో డ్డుకి విశా లమైన గడ్డిలోడ్‌తో ట్రాక్టర్లు రావడంతో ప్రయా ణికులకు గాని ఫోర్ వీలర్స్కు, ఆటోలకుగాని రాక పోకలకు చాలా ఇబ్బందులు తలె త్తడంతో పాటు పలు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు లేక పోలేదని ప్రయా ణికులు, ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్ర తినిధులు స్పందించి ట్రాఫిక్ సమ స్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

నేటినుంచి ప్రజావాణి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

జోగులాంబ గద్వాల : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగం నేటినుంచి (సోమవారం)ఐడీఓసీలో యాధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయ సమావేశ హాల్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో ప్రజావాణి తిరిగి కొనసాగుతుందని పేర్కొన్నారు.

రైతు బీమా చెక్కులందజేత



గట్టు : గద్వాలలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు గద్వాల ఎం.ఎల్.ఎ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా చెక్కులు మాచర్ల గ్రామానికి చెందిన కురువ మబ్బు నరసప్ప , కురువ గొడ్లి నాగరాజు వీరిద్దరికి రైతు భీమా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇట్టి కార్యక్రమానికి మాచర్ల సర్పంచ్ పీజీ సిద్ధి రామప్ప, వార్డు మెంబర్లు కే వెంకటేష్, కే మౌలాలి, ఎన్ హెచ్ మురళీకృష్ణ గౌడ్, మరియు టిఆర్ఎస్ నాయకులు ఇంజన్న గౌడ్, రామకృష్ణ, కురువ జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధరూర్ రవి



ధరూర్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధరూర్ రవి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రైతు బంధు ఎప్పుడూ ఇస్తావు కాదు... మా దుకాణం ఎప్పుడూ బంధు అయి తుందని అడిగితే బాగుంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఉద్దేశించి అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పుడే పుట్టిన బిడ్డగా తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చిందని గొప్పగా చెప్పుకునే మీ రూ.. ఇప్పుడిప్పుడే నడకలు నడిచే తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. ప్రజల సమస్యలు, రైతుల గోస తెలిసిన పార్టీ కాంగ్రెస్ ఎప్పుడు ఏమి చేయాలో తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు.

తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి : సర్పంచ్



మల్దకల్ : మండల కేంద్రంలో ఈ నెలలో జరిగే స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఆదివారం సర్పంచ్ యాకోబు ఆధ్వర్యంలో జాతర , బండలాగుడా పోటీల విషయమై గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మల్దకల్ మండల గ్రామ బీఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతరకు సంబంధించిన విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటన్న మాజీ ఉప సర్పంచ్ నాయక్ , మధు, నారాయణ , పరశురాముడు తిమ్మరాజు , గోవిందు , వార్డు మెంబర్లు నర్సిములు , వీరన్న , తిమ్మప్ప, కిష్టన్న , భద్రి , బీఆర్ఎస్ నాయకులు తోట నాగరాజు , కుమ్మరి రాముడు , బాబు , నర్సింహులు, శేఖర్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న ప్రముఖులు

అలంపూర్ : జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలను ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ దంపతులు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

